**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 17 నవంబర్, 2019.

**బిల్డ్ ఏ.పి.పేరుతో ప్రభుత్వ స్థలాల అమ్మకం నిలిపివేయాలి.**
**- సిపిఐ(యం) డిమాండ్**

ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నుండి విమర్శలు, అభ్యంతరాలు వచ్చినప్పటికీ వాటిని పెడచెవిన పెట్టి బిల్డ్ ఏ.పి. పేరుతో ప్రభుత్వ స్థలాల విక్రయానికి పూనుకోవడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ ఖండిస్తున్నది.

మౌలిక సదుపాయాలు, నవరత్నాల అమలుకు నిధులకోసం ప్రభుత్వ స్థలాలు తెగనమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం, ఎన్‌బిసిసితో ఒప్పందాలు చేసుకోవడం ప్రజావ్యతిరేక చర్య. భవిష్యత్ అవసరాల కొరకు ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. బడా బాబుల ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని వాటిని కాపాడవలసిన ప్రభుత్వమే భూములను పెద్దలకు కట్టబెట్టేందుకు ప్రయత్నించడం శోచనీయం.

ఒకవైపున పేదలకు ఇళ్ళ స్థలాలు, గృహ నిర్మాణం, భూమిలేని పేదలకు సాగుభూమి పంపిణీ కొరకు ప్రభుత్వ భూములు లేవని చెబుతూ మరోవైపు ఉన్న ప్రభుత్వ భూములను బడా సంస్థలపరం చేయడం గర్హనీయం. ప్రభుత్వ భూములను తెగనమ్మి మళ్ళీ ప్రజా ప్రయోజనాల కొరకు ప్రయివేటు భూములు సేకరిస్తామని చెప్పడం విడ్డూరం. గ్రామ సచివాలయాల నిర్మాణానికే భూములు లేవంటున్న పాలకులు సర్కారు భూములను బేరం పెట్టడం అనాలోచితం.

బిల్డ్ ఏ.పి.సాకుతో సర్కారు భూములు బడా బాబులపరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే పేదలు నివసిస్తున్న భూములు, సాగులో ఉన్న భూముల నుండి వారిని తొలగించి కారుచౌకగా కోటీశ్వరులకు దారాదత్తం చేస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజధాని, ల్యాండ్ బ్యాంకు పేరుతో ప్రభుత్వం రైతుల దగ్గరనుండి బలవంతంగా సేకరించి ఇప్పుడు ప్రభుత్వ ఆధాయం కోసం అమ్మివేయడం రైతుల్ని, వ్యవసాయాన్ని దెబ్బతీయడమే అవుతుంది. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలకు నిధులను అన్ని పక్షాలతో కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సాధించుకోవాలి. సాధారణ ప్రజలపై భారాలు పడకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయవనరుల సమీకరణ గురించి ఆర్థిక వేత్తలు, నిపుణులు, మేధావులు, పార్టీలు, ప్రజాసంఘాలతో చర్చించి సలహాలు, సూచనలు తీసుకోవాలి. అంతేగాని ప్రభుత్వ భూములను విక్రయించి అభివృద్ధి చేస్తామనడం అసమంజసం. భవిష్యత్ ప్రయోజనాలను పణంగా పెట్టే ఈ చర్యలను నిలిపివేయాలి. ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో పునరాలోచన చేయాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి